ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్
సంగారెడ్డి-సిద్దిపేట
www.prajaswaramdaily.com

మంగళవారం 18 | జూన్ 2024 | పేజీలు : 4

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరో రెండు పీజీ కోర్సులు మంజూరు



- మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సు ప్రారంభం
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రూ.2కోట్ల 50లక్షలతో నిర్మించే 12 అదనపు తరగతి గదుల నిర్మాణం వెంటనే చేపట్టాలి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

2 లో

# మెదక్‌పై కాంగ్రెస్ ఆశలు


**మెదక్, జూన్ 17 (ప్రజాస్వరం) :**

మొన్నటి వరకు ఆ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అంతంత మాత్రమే.. కానీ ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఆపార్టీ గ్రాఫ్ కొంత మెరుగుపడిందని చెప్పుకుంటున్నారు స్థానిక నేతలు. పూర్వ వైభవం కోసం ఆ పార్టీ నేతలు బాగానే కష్టపడుతున్నట్లు తెలుస్తోంది. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకుంటోంది. 2019 లోక్సభ ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో లక్షా 52 వేల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పెరిగాయి. మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు 2.8 శాతం ఓట్ల తేడాతో బీజేపీ నుంచి గట్టి పోటీ ఇచ్చారు. కౌంటింగ్ మొదటి రౌండ్ నుంచి పోటీ పడుతూ నువ్వా నేనా అన్న ఉత్కంఠ కొనసాగింది. లెక్కింపు పూర్తయ్యే సరికి రఘునందన్ రావ్ కేవలం 39,139 ఓట్ల స్వల్ప మెజారిటీతోనే బయటపడ్డారు. కిందటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్?కు లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో 4,20,881 ఓట్లు రాగా ఈ లోక్ సభ ఎన్నికల్లోనూ 4,27,899 ఓట్లు వచ్చాయి. మరో వైపు మూడు లోక్ సభ ఎన్నికల్లో మాదిరిగానే ఈ సారి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ను మార్చింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నీలం మధుకు టికెట్ కేటాయించింది.లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన కాంగ్రెస్ తనదైన ప్రభావాన్ని చూపింది. కాంగ్రెస్ ప్రత్యర్థి పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌లు ఓసీ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులను బరిలోదించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని బీసీ సామాజిక వర్గానికి చెందని.. (మిగతా2లో..)



## నార్సింగ్‌లో ప్రశాంతంగా కొనసాగిన బంద్

**మెదక్ జిల్లా నార్సింగ్ (ప్రజస్వరం) జూన్ 17**



కేంద్రంలో అల్లర్ల నేపథ్యంలో బీజేపీ, గోరక్షణ సమితి కార్యకర్తల అరెస్టును నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, బీజేపీ ఇచ్చిన పిలుపుతో నార్సింగ్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం నుండి స్వచ్ఛంద బంద్ కొనసాగుతుంది. జిల్లా బందుకు పిలుపునివ్వడంతో ఉదయం నుండే వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్ పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి, పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా శాఖ పిలుపుమేరకు మండల వ్యాప్తంగా స్వచ్ఛందంగా వ్యాపార వర్తక అముదాలన్నీ కూడా మూసివేశారని, అలాగే మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని, సుప్రీంకోర్టు గోవధ నిషేధం చట్టం తీసుకొచ్చినా కూడా అక్రమంగా గోవులు తరలిస్తున్నారని దానిని అడ్డుకున్న వారిపై దాడి చేసి కత్తిపోట్లు చేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఒక వర్గానికి సపోర్ట్ చేస్తుందని, తప్పు ఎవరు చేసినా వారిని చట్టపరంగా శిక్షించాలని అలాగే గోవధ నిషేధం చట్టాన్ని అందరూ అమలు పరచాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ..





**ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**

**నిజాంపేట (ప్రజస్వరం) జూన్ 17**

త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం రోజున ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ జనాబ్ అన్వర్ సాబ్ మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకుంటామని ఈ పండుగ సమయంలోనే ముస్లింలు పవిత్రమైన మక్కా యాత్రకు వెళ్ళడం సంప్రదాయంగా భావిస్తారన్నారు. ముఖ్యంగా భక్తి భావానికి, విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు సంకేతమని అన్నారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు ఖుర్బానీ ఇవ్వడం, ఖుర్బానీ ఇచ్చిన మాంసాన్ని మూడు భాగాలుగా చేసి, ఒక భాగాన్ని బంధువులకు, స్నేహితులకు, రెండవ భాగాన్ని పేదల కోసం ఇవ్వడం, మూడవ భాగం కుటుంబం కోసం ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు యండి అగ్ర్, మైనొద్దిన్, బాబు మియ, అబ్దుల్ అజీజ్, అబ్దుల్, పాషా, అబ్దుల్ రబ్, గౌస్ పాషా, తల్హా, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ ఎన్నికల ఇంచార్జీగా కిషన్

**శ్రీనగర్, జూన్ 17 (ప్రజాస్వరం) :**

లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాయి. మూడోసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ రెండు చోట్లా బీజేపీయే గెలిచింది. మరి కొద్ది నెలల్లో మహారాష్ట్ర, హరియాణా, ఝూర?ండ్‌తో పాటు జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. హైకమాండ్ ఈ ఎలక్షన్స్‌పై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. ఆయా రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది. మహారాష్ట్రకు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా భూపేందర్ యాదవ్‌ని, కో ఇన్‌ఛార్జ్‌గా అశ్వినీ వైష్ణవ్‌ని నియమించింది. హరియాణాలో ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా ధర్మేంద్ర ప్రదాన్‌తో పాటు బిప్లవ్ కుమార్ ఎంపికయ్యారు. ఝూర?ండ్‌లో ఎన్నికల ఇన్‌ఛార్జ్ పదవిని శివరాజ్ సింగ్ చౌహాన్‌కి అప్పగించింది హైకమాండ్. ఆయనతో పాటు హిమంత బిశ్వ శర్మకీ ఈ బాధ్యతలు కట్టబెట్టింది. జమ్ముకశ్మీర్‌కి తెలంగాణ బీజేపీ నేత జి కిషన్‌రెడ్డిని నియమించింది అధిష్ఠానం. ఇటీవలే కిషన్ రెడ్డికి కేబినెట్‌లోనూ చోటు కల్పించింది. బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఆయన ఈ మధ్యే బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పుడు మరో కీలక బాధ్యతనూ అప్పగించింది బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ. జమ్ముకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని ఇటీవలే సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. త్వరలోనే జమ్ముకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం ఏర్పాటవుతుందని సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు. చివరి సారి అక్కడ 2014లో ఎన్నికలు జరిగాయి. బీజేపీ, పీడీపీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. ముఫ్తీ మహమ్మద్ సయీద్ సీఎం బాధ్యతలు తీసుకున్నారు. 2016లో ఆయన చనిపోయాక కూతురు మెహబూబా ముఫ్తీ ఆ పదవిని చేపట్టారు. ఆ తరవాత బీజేపీ కూటమి నుంచి బయటకు వచ్చింది. ముఫ్తీ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2019 ఆగస్టులో జమ్ముకశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం రద్దు చేసింది. మహారాష్ట్ర, ఝూర?ండ్, హరియాణాలో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. జమ్ముకశ్మీర్‌లో మాత్రం ఈ సంవత్సరమే ఎన్నికలు జరుగుతాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర, హరియాణాలో బీజేపీ పట్టు కోల్పోయింది. మహారాష్ట్రలో కాంగ్రెస్ 13 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ మాత్రం 28 చోట్ల పోటీ చేసి కేవలం 9 స్థానాల్లో గెలుపొందింది. మహావికాస్ అఘాడియా 48 కి గానూ 30 సీట్‌లు గెలుచుకుంది. అయితే...మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ప్రజలు బీజేపీనే గెలిపిస్తారని, మహావికాస్ అఘాడియా కూటమి ఏ అభివృద్ధి చేయదని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఇక హరియాణా విషయానికొస్తే...ఇక్కడ బీజేపీ 10 సీట్లకు గానూ 5 స్థానాలు సొంతం చేసుకుంది. 2019లో మొత్తం క్లీన్ స్వీప్ చేసినా ఈ సారి మాత్రం వెనకబడింది. హరియాణాలో పట్టు నిలుపుకోవడంపై కాంగ్రెస్ చాలా కాన్ఫిడెంట్‌గా ఉంది.

# చంద్రబాబును చూసి నేర్చుకోండి

**హైదరాబాద్, జూన్ 17 (ప్రజాస్వరం) :**

పింఛన్ల పెంపు విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని చూసైనా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేర్చుకోవాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు చెప్పినట్టే చంద్రబాబు నాయుడు రూ.4 వేలకు పింఛన్లు పెంచారని.. ఆ మేరకు మొదటి సంతకం పెట్టారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి చెప్పిన మొదటి సంతకం ఏమైందని ప్రశ్నించారు. ఏపీని చూసైనా నేర్చుకోవాలని.. రూ.4 వేల పింఛన్లు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగుల పక్షాన, గ్రూప్స్ అభ్యర్థుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. వచ్చే ఆరు నెలల్లో చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ సర్కారు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు,కాగా తాను పార్టీ మారుతున్నట్టు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని హరీష్ రావు స్పష్టంచేశారు. తాను కాంగ్రెస్, బిజెపిలో చేరుతున్నానంటూ ఇష్టానుసారంగా సోషల్ మీడియాలో వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ థంబ్స్ పెట్టి కావాలనే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయన్నారు. ఇకపై ఇలాగే తప్పుడు వార్తలు రాస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వ్యూస్ కోసం తప్పుడు రాతలా వ్యూస్ కోససం ఓ నాయకుడి నిబద్ధతను, నిజాయతీని దెబ్బతీయొద్దని మీడియాకు హితవుపలికారు. అలాంటివి మానుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని ఘాటుగా చెప్పారు.సంచలనాల కోసం తనపై మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్‌లో చేస్తున్న ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. “వర్కింగ్ ప్రెసిడెంట్‌ను అయ్యానని, కాంగ్రెస్‌లోకి, బీజేపీలోకి వెళ్తున్నానని ఏవేవో చెబుతున్నారు. దయచేసి ఇలాంటి పెట్టకండి. లైక్స్, వ్యూస్ కోసం నాయకుడి నిబద్ధత, నిజాయితీని దెబ్బతీయకండి. ఇలాంటివి మానుకోకపోతే లీగల్ చర్యలు తీసుకోడానికి వెనుకాడబోం.” అని అన్నారు. అంతకంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై మండిపడ్డారు. “గ్రూప్ 1, గ్రూప్ 2 అభ్యర్థులు, నిరుద్యోగులు బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటున్నారు. పబ్లిక్ సర్వీస్కమిషన్ ఛైర్మన్ దగ్గరికి వెళ్తే ప్రభుత్వం చేతుల్లోనే అంతా ఉందంటున్నారు. ప్రజా దర్బార్‌కు వెళ్లి కాళ్లమీద పడ్డా కనికరించడం లేదు. నిరుద్యోగులకు మాట ఇచ్చిన కోదండరామ్ దగ్గరికి వెళ్లినా స్పందన లేదు. కొత్త హామీలను కాకుండా మీరు ఇచ్చిన హామీలన అమలు చేయమని కోరుకుంటున్నారు.” “కాంగ్రెస్ నిరుద్యోగులకు లేనిపోని హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడెందుకు మాట తప్పుతోంది? నిరుద్యోగుల తరపున 5 డిమాండ్లు ప్రభుత్వం ముందు పెడుతున్నాం. గ్రూప్ 1కు 1:100 చొప్పున మెయిన్స్‌కు అవకాశం ఇవ్వాలి. గ్రూప్ 2కు 2వేలు, గ్రూప్ 3కి 3 వేల ఉద్యోగాలు కలుపుతామన్న మాట నిలబెట్టుకోవాలి. పరీక్షల మధ్య 2 నెలల గ్యాప్ ఉండాలి. జులైలో డీఎస్సీ నిర్వహిస్తున్నారు. వెంటనే ఆగస్టు 7,8న గ్రూప్ 2 ఉంది. 7 రోజుల గ్యాప్ ఉందన్న ఒత్తిడితో సంగీత అనే అమ్మాయి సూసైడ్ చేసుకుంది. ఏడాదిలోగా 2 లక్షలు ఉద్యోగాలతో జాబ్ కేలండర్ ఇస్తామన్నారు. ఆరునెలలైనా ఇంకా ఎందుకివ్వలేదు? 25 వేల పోస్టులతో ఇస్తామన్న డీఎస్సీ 11 వేల పోస్టులతో ఎందుకు ఇచ్చారు. మొత్తం 25 వేల పోస్టులతో డీఎస్సీ నిర్వహించాలి. నిన్నమొన్న వచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగు వేల రూపాయల పింఛన్ ఇచ్చింది. పాత బకాయిలను కూడా కలిపి ఇస్తోంది. ఇక్కడ ఆరు నెలలైనా ఎందుకు 4 వేల రూపాయల పింఛన్ ఇవ్వడం లేదని హరీష్ ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చే పింఛన్ కూడా ఎందుకివ్వడం లేదని నిలదీశారు. “ఇంటికి 2 పింఛన్లు ఇస్తామని ఎందుకు అమలు చేయడం లేదు. పేదల పట్ల ఎందుకీ నిర్లక్ష్యం? ఏపీలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి పింఛన్ పెంచారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధ్యమైంది ఇక్కడెందుకు సాధ్యం కావడంలేదు. ఏపీని చూసి అయినా నేర్చుకోండి. ఒక్కొక్కరికి 12 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది. ఈ నెలకు కలిపి మొత్తం 16 వేలు ఇవ్వాలి.””ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామన్న ప్రభుత్వం మాట తప్పింది. ఎన్ హెచ్ఎం, ఆశావర్కర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీట్‌లో గ్రేస్ మార్కుల విధానమే లేనప్పుడు ఎలా కలిపారు? ఫలితాలను పది రోజులు ముందుకు జరిపి, పార్లమెంటు ఫలితాల రోజే ఎందుకు విడుదల చేశారు? ఎన్నో అనుమానాలున్నాయి. దీనిపై ప్రభుత్వం సీబీఐ, ఈడీ విచారణ ఎందుకు జరపడం లేదు? పేపర్ లీక్ కాకపోతే బిహార్, గుజరాత్‌లో ఎందుకు అరెస్టులు జరుగుతున్నాయి? తెలుగు విద్యార్థులకు అన్యాయం జరక్కుండా బీజేపీ ఎంపీలు, మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి స్పందించాలి. ఇంత ప్రధాన సమస్యపై మీరెందుకు మాట్లాడ్డం లేదు?

## జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం

# ఆధ్వర్యంలో రూ 20 వేల ఆర్థిక సహాయం

**జగిత్యాల :** జిల్లా కేంద్రంలొని గొల్లపెల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన మున్నూరు కాపు కులానికి చెందిన నిరుపేద కుటుంబం చెందిన లక్కకుల మల్లేష్ ఉపాధి కోసం మహారాష్ట్రలోని ముంబై లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు.ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో భార్య జమున, ఇద్దరు చిన్న పిల్లలతో దయనీయ స్థితిలో జీవనం సాగిస్తుంది..కుల సంఘం నాయకులు భీమా సంతోష్ ,ఆనంతుల మహేష్, ద్వారా మున్నూరు కాపు జిల్లా సంఘానికి తెలుపగా సంఘ సభ్యులు స్పందించిన బాధిత కుటుంబానికి రూపాయలు 20 వేల రూపాయలు అందజేశారు...ఈ సందర్భంగా జగిత్యాల మున్నూరుకాపు జిల్లా అధ్యక్షులు వొద్నాల రాజశేఖర్ మాట్లాడుతూ పిల్లల భవిషత్తు రీత్యా వారి విద్యా అబ్యాసం, కుటుంబానికి అన్ని విధాలుగా సంఘం తరుపున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాములు,బండారి విజయ్, లైశెట్టి వెంకన్న,చిట్ల అంజన్న, కొలగాని మధుసుదన్,జున్ను రాజేందర్, అయ్యోరి సుధాకర్, అత్తినేని శ్రీనివాస్, చీటీ లక్ష్మీనారాయణ,మున్నూరు కాపు గ్రామ అధ్యక్షుడు అవారి లచ్చన్న, సిద్దెంకి మల్లారెడ్డి, రమేష్,కల్లెం బాల్ రెడ్డి, అవారి శ్రీనివాస్, అనంతుల మహేష్, పడాల తిరుపతి,గంగారెడ్డి, మల్లారెడ్డి, బీమ రాము,శేంకర్ ముత్యాల మోహన్ రెడ్డి, మల్లారెడ్డి,లక్కకుల రాజమల్లు, రవి,మహేష్, పాల్గొన్నారు.

## చిన్నారిపై హత్యాచారం చాలా దురదృష్టకరం : మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క

**సుల్తానాబాద్, జూన్ 17 (ప్రజాస్వరం) :**

ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడి ఆపై హత్య ఘటన దురదృష్టకరమని రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ సీతక్కలు స్పష్టం చేశారు. ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని రైస్ మిల్లులో ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ చిన్నారిపై బీహార్ కు చెందిన వ్యక్తి లైంగిక దాడికి పాల్పడడంతో పాటు కిరాతకంగా హత్య చేయడం సభ్య సమాజం క్షమించదన్నారు.తల్లిదండ్రుల వద్ద నిద్రిస్తున్న ఆరేళ్ల చిన్నారిని ఎత్తుకెళ్లి అత్యాచారం జరపడంతో పాటు హత్య చేయడం అతి కిరాతకమని అన్నారు. సంఘటన సమాచారం అందగానే పోలీసులు స్పందించి గంట వ్యవధిలోని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని, అయితే అప్పటికే చిన్నారి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. సంఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిందితుడిని వెంటనే పట్టుకోవడంతో పాటు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపేలా ఆదేశించారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## త్రీమెన్ కమిటీ అంగీకరించిన తరువాతే రుషికొండ భవనాల నిర్మాణం

### వైఎస్ఆర్‌సిపి నేత గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, జూన్ 17 (ప్రజాస్వరం) :**

రుషికొండ నిర్మాణాలపై త్రీమెన్ కమిటీ వేశామని, కమిటీ అంగీకరించిన తరువాతే రుషికొండ భవనాలను నిర్మించారని వైఎస్ఆర్‌సిపి నేత గుడివాడ అమర్నాథ్ తెలిపారు. 2014 నుంచి 19 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంత ప్రజాధనం వృథా చేశారని అందరికీ తెలుసునని చురకలంటించారు. సోమవారం గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు హైదరాబాద్‌లో ఇల్లు నిర్మించుకునే సమయంలో బాబు ప్రైవేటు హొటల్ ఉండి రూ. కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఎపి రాజధాని అమరావతిలో చంద్రబాబు తాత్కాలిక భవనాలు నిర్మించారని, కానీ వైసిపి అధినేత జగన్ రుషికొండపై శాశ్వత భవనాలు నిర్మించారని ప్రశంసించారు. టిడిపి నేతలకు ధైర్యముంటే వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపాలని గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. లేనిపోనివి అంటగట్టి ప్రజలను మభ్యపెట్టొద్దని సూచిం చారు.

## దేశవ్యాప్తంగా గవర్నర్ల మార్పుకు రంగం సిద్ధం

### తెలంగాణకు అశ్వినీ కుమార్ చౌబే, కర్నాటకకు కిరణ్ కుమార్ రెడ్డి




**న్యూఢిల్లీ, జూన్ 17 (ప్రజాస్వరం) :**

జాతీయ రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. అన్ని రాష్ట్రాల గవర్నర్లను మార్చడానికి రంగం సిద్ధమయింది. కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రాల గవర్నర్ల మార్పులు చేర్పులు చేయబోతోంది.ప్రస్తుతం తెలంగాణకు ఉన్న ఇన్ ఛార్జీ గవర్నర్ సిపి. రాధాకృష్ణన్ పాండిచ్చేరి, జార?ండ్ గవర్నర్ గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు మాజీ కేంద్ర మంత్రి అశ్వినీ కుమార్ చౌబే గవర్నర్ కాబోతున్నట్లు సమాచారం. ఇదిలావుండగా తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోందని తెలుస్తోంది. మోడీకి అత్యంత నమ్మకస్తుడైన అశ్వినీ కుమార్ చౌబేను తెలంగాణ గవర్నర్ గా నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిసివున్నప్పుడు (ఉమ్మడి ఏపి) ముఖ్యమంత్రిగా పనిచేసిన బిజెపి నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డిని కర్నాటక రాష్ట్రానికి గవర్నర్ గా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పాస్ బుక్కులు రేషన్ కార్డులు ఉన్న వారికే రుణమాఫీ

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రూ.2 లక్షల పంట రుణాల మాఫీపై కసరత్తు చేస్తోంది. పంద్రాగస్టులోపు రుణమాఫీ అమలుకు విధివిధానాలు ఖరారు చేయడంలో నిమగ్నమైంది. అయితే పాస్‌బుక్‌లు, రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుని అవి ఉన్న వారికే రుణమాఫీ అమలు చేసేలా తాజాగా ఓ ప్రతిపాదనను అధికారులు ప్రభుత్వానికి సూచించినట్లు సమాచారం. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆదాయపన్ను చెల్లించే వారు, ఉద్యోగులను దీని నుంచి మినహాయించాలని మంత్రిమండలి సమావేశ ఎజెండాలో ప్రతిపాదించినట్లు తెలిసింది. పంట రుణాల మాఫీపై ఈ వారంలో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించడంతో వ్యవసాయాధికారులు రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న వారి జాబితాను బ్యాంకుల నుంచి తెప్పిస్తున్నారు. మరో రెండు, మూడు



రోజుల్లో ఈ జాబితా అధికారులకు చేరనుంది. ఈలోపు రుణమాఫీని ఎవరెవరికి అమలు చేయాలనే దానిపై వ్యవసాయశాఖ వివిధ ప్రామాణికాల ప్రాతిపదికన విస్తృతస్థాయిలో అధ్యయనం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమలు కేంద్ర మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ : మూడు కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ్ సంహిత, భారతీయ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అభినయం,ఈ ఏడాది జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్టు కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి స్వతంత్ర హెూదా అర్జున్ మేఘ్వాల్ ఆదివారంనాడు తెలిపారు. ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లలో మార్పు జరిగిందని, తగిన సంప్రదింపుల ప్రక్రియ,లా కమిషన్ నివేదిక ఆధారంగా మూడు చట్టాల్లోనూ మార్పులు చేశామని చెప్పారు. మూడు చట్టాలు కొత్త పేర్లతో అమల్లోకి వస్తాయని, ఈ చట్టాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోనూ తగిన శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందుకు అసవరమైన శిక్షణను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ (బిపిఆర్డి) అందిస్తుందని చెప్పారు. జ్యుడిషియల్ అకాడమీలు, నేషనల్ లా యూనివర్శిటీలకు సైతం శిక్షణ ఉంటుందని, దేశంలో క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేందుకు ఈ మూడు కొత్త చట్టాలు కీలకమని మంత్రి మేఘ్వాల్ తెలిపారు. కాగా, భారతీయ నాగరిక్ సురక్ష సింహత కింద నేరాల తీవ్రతను బట్టి పోలీసు కస్టడీని 15 రోజుల నుంచి 90 రోజులకు పొడిగించనున్నారు. భారతీయ న్యాయ సంహితలో 358 సెక్షన్లు, ఐపీసీలో 511 సెక్షన్లకు బదులుగా ఉంటారు. బిల్లులో కొత్తగా 20 నేరాలను కూడా చేర్చారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహితలో 532 సెక్షన్లు సీఆర్‌పీసీలోని, 484 సెక్షన్ల స్థానే ఉంటాయి. 177 ప్రొవిజన్లను బిల్లులో మార్పు చేశారు. 9 కొత్త సెక్షన్లు, 39 సబ్ సెక్షన్లు చేర్చారు. భారతీయ సాక్ష్య అభియాన్‌లో 14 సెక్షన్లను మార్చడం, తొలగించడం జరిగింది. ఇందులో 170 ప్రొవిజన్లు ఒరిజనల్, ప్రొవిజన్లు 167, ఉండగా, 24 ప్రొవిజన్లను మార్చారు. రెండు కొత్త ప్రొవిజన్లు, ఆరు సబ్ ప్రొవిజన్లు చేర్చగా, ఆరు ప్రొవిజన్లను బిల్లు నుంచి తొలగించారు. ముఖ్యమంగా మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలకు వ్యతిరేకంగా కట్టుదిట్టమైన మార్పులను కొత్త చట్టాల్లో తీసుకువచ్చారు.

## తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందే : ఉత్తమ్

**హైదరాబాద్ :** కృష్ణా జలాల్లో తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టంచేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటాకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని, ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు సగం వాటా కోసం ప్రయత్నించాలని అధికారులకు వెల్లడించారు. శ్రీశైలం, సాగర్ కాంపోనెంట్లను కృష్ణా బోర్డుకు అప్పగించేది లేదన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం కీలక సూచన

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర గనుల శాఖ కీలక సూచనలు చేసింది. తొమ్మిదేళ్లలో ప్రభుత్వం ఒక్క మినరల్ బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని, జూన్ 30 నాటికి కనీసం ఆరింటికి వేలం పూర్తి చేయాలని సూచించింది. ఇప్పటికే రాష్ట్ర సర్కార్‌కు 11 బ్లాకుల జియాలాజికల్ నివేదికలను పంపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీటిలో ఐదు ఇనుప ఖనిజం, ఐదు సున్నపురాయి, ఒకటి మాంగనీస్ బ్లాకు ఉన్నట్లు తెలిపాయి.

## సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా గంగోని బాలయ్య

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన గంగోని బాలయ్య ను నియమిస్తూ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అందే మారుతి బాపూజీ మాట్లాడుతూ ఈ నియామకం నేటి నుండి అమల్లోకి వస్తుందని తెలిపారు. అనంతరం గంగోని బాలయ్య మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన సేవా రాష్ట్ర అధ్యక్షులు మీట్టెల జితేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో సేవాదళ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ తో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## గోవులను కొన్నహిందూ సంఘాలు

**హైదరాబాద్ :** బక్రీద్ పండుగ రోజు హిందూ సంఘాలు కొత్త నిర్ణయం తీసుకున్నాయి. గో వధ కోసం అమ్మకాలు జరుపుతున్న గోవులను హిందువులు కొన్నారు. హైదరాబాద్ పాతబస్తీలో 15 ఎద్దులు, 2 అవులని బెజిపి నాయకుడు గణేష్ యాదవ్ బృందం కొనుగోలు చేసింది. తలబ్ కట్ట, బహుదూర్ పుర, భవాని నగర్ ప్రాంతంలో హిందూ సంఘాలు తిరిగి కొన్నాయి. 35,000 వేలు పెట్టు ఒక్కో గోవును క్నొరు. గోవుల విషయంలో రెండు వర్గాల మధ్య గొడవలు తలెత్తకుండా వినూత్న ఆలోచన చేసారు. ప్రతి హిందువు కబేళాకు గోవులు వెళ్లకుండా కాపాడుకోవాలి అంటూ గణేష్ యాదవ్ పిలుపు నిచ్చారు.

## నెరవేరిన విజయలక్ష్మి శపథం

ఖమ్మం : ఖమ్మం జిల్లాలో విచిత్ర సంఘటన జరిగింది. చంద్రబాబు గెలుస్తాడని పందెం వేసి పుట్టింటికి వచ్చిన మహిళ ఉదంతం ఇది. కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన కట్టా విజయలక్ష్మీ ఐదేళ్ల తరువాత పుట్టింటికి వచ్చింది. 2019 ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అవుతాడంటూ కుటుంబసభ్యులతో విజయలక్ష్మి ఛాలెంజ్ చేసింది. జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతాడంటూ కుటుంబసభ్యులు ఛాలెంజ్ చేసారు. 2019 ఎన్నికల్లో జగన్ ఏపీ సీఎం కావడంతో ఒప్పందం ప్రకారం ఆమె సొంతూరుకు వెళ్లలేదు. చంద్రబాబు సీఎం అయిన తరువాతే ఊర్లో అడుగుపెడతానంటూ శపథం చేసింది. ఇటీవల ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం అనంతరం ఐదేళ్ల తరువాత సొంత గ్రామం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కేశవాపురం చేరుకుంది. ఐదేళ్ల తరువాత స్వగ్రామానికి వచ్చిన విజయలక్ష్మికి కుటుంబసభ్యులు, గ్రామస్థులు స్వాగతం పలికారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పుట్టింట్లో అడుగుపెట్టిన విజయలక్ష్మీ ఘనంగా స్వాగతం పలికారు. శపథం నెరవేరడంతో స్వగ్రామం చేరుకున్న విజయలక్ష్మిని సత్కరించారు.

## త్యాగనిరతికి ప్రతీకబక్రీద్ : పవన్ కళ్యాణ్

**అమరావతి :** ప్రతీ పండగలోను గొప్ప ధార్మిక సందేశం, విశిష్టత నిబిడీకృతమై ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. . ఇస్లాం మతంలో విశ్వాసం ఉన్నవారు రంజాన్ ను ఎంత భక్తి , శ్రద్ధలతో జరుపుకొంటారో బక్రీద్ పండుగను కూడా అంతే నిష్టతో చేసుకొంటారు. ప్రవక్త మహ్మద్ త్యాగనిరతిని స్మరించుకుంటూ నిర్వహించుకునే ఈ పండుగ ముస్లింలందరికీ భగవధానుగ్రహం కలుగచేయాలని ఆకాంక్షిస్తున్నాను. ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాలలో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు.

## జగన్ దొంగ బుద్ధిని జనం ఛీ కొడుతున్నారు

### కోడెలకు ఓ న్యాయం, జగన్కు మరో న్యాయమా?

అమరావతి : జగన్ ఇంట్లో ఉన్న ప్రభుత్వ ఫర్నీచర్ అంశంపై టీడీపీ నేతలు స్పందించారు. గతంలో సైతం ఇదే ఫర్నీచర్ కేసులో మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావుపై కేసు నమోదు చేసి మానసికంగా హింసించారని ఆరోపించారు. అప్పట్లో కొడెలపై పెట్టిన కేసులే ఇప్పుడు జగన్ పై కూడా పెట్టాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. స్పీకర్ గా నాడు తాను వాడుకున్న ఫర్నిచర్ తీసుకెళ్లామని కోడెల కోరితే, ఆయన్ని దొంగ అన్నారని తెలుగుదేశం అధికార ప్రతినిధి జీవీ రెడ్డి ధ్వజమెత్తారు. ఇప్పుడు ఫర్నిచర్ వాడుకున్న జగన్ ను ఎమనాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫర్నిచర్ తీసుకెళ్లండి కోడెల శాసనసభ కు రాసిన లేఖ కూడా ఉందని గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి వాడుకున్న ఫర్నీచర్ కు విలువ కడితే చెల్లిస్తాం అని ఇప్పుడు వైఎస్సార్సీపీ అంటోందని మండిపడ్డారు. జగన్ ఇంట్లో ఉన్న ప్రభుత్వ ఫర్నిచర్ ను సరెండర్ చేయకుండా వైఎస్సార్సీపీ నేతలు నీతులు చెప్పడం సిగ్గుచేటని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్ ధ్వజమెత్తారు. జగన్ ఫర్నిచర్ దొంగ అని విమర్శించారు. గతంలో ఫర్నీచర్ విషయంలో కోడెల శివప్రసాద్ పై అసత్య ఆరోపణలు చేసిన వైఎస్సార్సీపీ నేతలు ఇప్పుడు ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. చేయని తప్పుకు నాడు కోడెల శివప్రసాదరావును బలితీసుకున్నారని.., కోడెలది ఆత్మహత్య కాదని.. వైఎస్సార్సీపీ నేతలు చేసిన హత్య అని మండిపడ్డారు. ఫర్నిచర్ తీసుకెళ్లమని అప్పటి స్పీకర్ కు రెండు సార్లు కోడెల శివప్రసాద్ లేఖలు రాసినా పట్టించుకోకుండా తప్పుడు కేసులు పెట్టడం కక్ష సాధింపు చర్య కాదా అని నిలదీశారు. తాడేపల్లి, లోటస్ పాండ్ ఇళ్లకు 50 కోట్లు సీఎంవో ఖాతాలోవి తీసుకువచ్చి ఫర్నిచర్, ఇతర వసతుల ను తన నివాసంలో అమర్చుకున్నారని ఆరోపించారు. ఆ ఫర్నిచర్ ను తిరిగి అప్పగిస్తానని ప్రతిపక్ష నేత జగన్ ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఒక్క లేఖ కూడా రాయలేదని దుయ్యబట్టారు. ప్రజలు జగన్ దొంగ బుద్ధి చూసి నేడు ఛీ కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో ఈ అరాచకాలపై చర్చ జరగాలన్నారు. జగన్ కి ఏ మాత్రం నైతిక విలువలున్నా ప్రభుత్వ సొమ్ముతో తన ఇంట్లోకి కొనుగోలు చేసిన ఫర్నిచర్ని ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు పై అక్రమంగా ఫర్నీచర్స్ కేసులు బనాయించి వేధింపులకు గురిచేసిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరి ఆరోపించారు. తద్వారా ఆయన ఆత్మహత్య చేసుకునేలా జగన్మోహనరెడ్డి చేశారని దుయ్యబట్టారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించిందని, ఇప్పటివరకూ వైసీపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన క్యాంపు కార్యాలయ లో పెట్టుకున్న ప్రభుత్వ ఫర్నీచర్ను అప్పగించలేదన్నారు. దానిపై గతంలో కోడెలపై బనాయించిన కేసులను ప్రస్తుతం జగన్మోహనరెడ్డి పై బానాయించాలని బాజీచౌదరి డిమాండ్ చేశారు.